# తొలి అక్షరం

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 205 పేజీలు - 08 బుధవారం 18 జూన్ 2025


## కులగణనపై గళమెత్తిన రాహల్

**- బిసి మంత్రిత్వ శాఖ కోరినా ఇవ్వని మోడీ: విహెచ్**

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 17:** కుల గణనపై ఎవరు మాట్లాడనప్పుడే రాహుల్ గాంధీ మాట్లాడారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతరావు పేర్కొన్నారు. ఎవరు ఎంతో, వారికి అంత అని చెప్పారు.. ఇప్పటి వరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని మూడుసార్లు కలిసి బీసీలకి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఇవ్వమని కోరినా ఇవ్వలేదు.. జన గణనతో మాకు వచ్చే లాభం లేదు అని తేల్చి చెప్పారు. కుల గణన చేస్తే మాకు మంచిది.. రాహుల్ గాంధీ అగ్రకులంలో పుట్టినా బీసీలకు న్యాయం చేయాలని మాట్లాడారు.. మోడీ బీసీ అయినా, కుల గణన చేయడానికి ఆలోచిస్తున్నాడు అని ఎద్దేవా చేశారు. జన గణనతోనే కుల గణన చేయాలి అని వి. హనుమంతరావు డిమాండ్ చేశారు. ఇక, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖతో పాటు కుల గణన చేయాలని వీహెచ్ కోరారు.



## యోగాతో ప్రపంచ ఐక్యతా స్ఫూర్తి

**- యోగా సందేశంలో ప్రధాని మోడీ**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 17:** యోగా అనేది కేవలం వ్యక్తిగత ఆరోగ్యం గురించి మాత్రమే కాకుండా,

మిగతావి 2లో




## రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

☛పదేళ్ల అధికారంలో ఉండగా అప్పులు చేసి పోయారు ☛చిత కరెంట్ అప్పులు కూడా నెత్తిన వేశారు ☛డిమాండ్‌కు తగ్గకుండా విద్యుత్ సరఫరా చేశాం ☛భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు భట్టి శ్రీకారం ☛సౌర ఇద్యుత్ ప్రాజెక్టుల్లో మహిళలకు భాగస్వామ్యం: శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/జయశంకర్ భూపాలపల్లి,జూన్ 17:** రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు. ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

మిగతావి 2లో

## ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో ప్రత్యేక హెల్ప్‌లైన్



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 17:** ఇరాన్-ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న లేదా ప్రయాణిస్తున్న తెలంగాణ వాసులు, విద్యార్థులకు సహాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రెండు దేశాల భారత రాయబార కార్యాలయాల నుంచి అందిన తాజా వివరాల ప్రకారం, ఇప్పటి వరకు తెలంగాణకు చెందిన ఎవరూ ప్రభావితమైనట్టు సమాచారం లేదు. అయినప్పటికీ, భవిష్యత్ పరిణామాల దృష్ట్యా ముందు జాగ్రత్తగా

మిగతావి 2లో




## మూడెకరాల రైతులకు తొలుత రైతు భరోసా

- 1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల

## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

☛నేడు ఎంపిలతో ప్రభుత్వం సమావేశం ☛మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 17:** గోదావరి-బనకచర్ల లింక్‌ప్రాజెక్టు విషయంలో వపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి

మిగతావి 2లో

## ఒకేరోజు ఏడు ఎయిర్ ఇండియా విమానాల రద్దు

- సాంకేతిక కారణాలతో రద్దు చేసినట్లు వెల్లడి




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 17:** అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా దుర్ఘటన తర్వాత, మంగళవారం ఏకంగా 7 విమానాలను రద్దు చేశారు. రద్దు చేసిన విమానాల్లో 6 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైన్ విమానాలు ఉన్నాయి. ఇటీవల, అహ్మదాబాద్ లో ప్రమాదానికి గురైంది ఈ రకం విమానమే. ముందుగా, సాంకేతిక లోపాల కారణంగా అహ్మదాబాద్ - లండన్, ఢిల్లీ-పారిస్ విమానాలను మంగళవారం రద్దు చేశారు. దీని తర్వాత, లండన్-అమృత్‌సర్,

మిగతావి 2లో

## బిఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి

☛వందలాది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్ ☛బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి ☛ఈ వ్యవహారంలో కెటిఆర్ సిగ్గుతో తలదించుకోవాలి ☛జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చిన మహేశ్ కుమార్



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 17:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ సిగ్గుతో తలదించుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కెసిఆర్, కెటిఆర్‌లు వేలాదిమంది కాంగ్రెస్ నేతల ఫోన్లు టాప్ చేశారని అన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరుమలని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని

మిగతావి 2లో



## ఒకేరోజు 600 మంది ఫోన్ల ట్యాప్

☛నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్ ☛జాబితాలో రేవంత్, ఈటెల, అరవింద్ , రఘునందన్ రావు ☛మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 17:** ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు

మిగతావి 2లో

## 42-శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం

- అంతవరకు విశ్రమించేది లేదు
- రౌంట్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత




## తానెప్పుడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా...

- తెలంగాణలో అధికారం దక్కాలన్నదే ఆకాంక్ష
- కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ ప్రకటన



# యోగాతో ప్రపంచ ఐక్యతా స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని నెలకొల్పడానికి కూడా తోడ్పడుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను ప్రధాని విడుదల చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 'చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించుకోబోతున్నాం. గత పదేళ్లుగా యోగా కేవలం భారతదేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ చేరువై వారి జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతోంది. అది మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది విశాఖపట్నం కేంద్రంగా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా.. ఒక భూమి.. ఒక ఆరోగ్యం..' అనే థీమ్‌తో జరుపుకోబోతున్నాం' అని ప్రధాని పేర్కొన్నారు.

# ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో ప్రత్యేక హెల్ప్‌లైన్

(మొదటి పేజీ తరువాయి)

హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, ఢిల్లీలోని తెలంగాణ భవన్ సీనియర్ అధికారులు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో, ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదిస్తూ అవసరమైతే తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. సహాయం అవసరమైన వారు ఫోన్ : వందన,పి.ఎస్, రెసిడెంట్ కమిషనర్ 9871999044, జి.రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ 9643723157, జావేద్ హుస్సేన్, లైజన్ ఆఫీసర్ 9910014749, సిహెచ్.చక్రవర్తి, పౌర సంబంధాల అధికారి 9949351270 నెంబర్లను సంప్రదించవచ్చున్నారు.

# మూడెకరాల రైతులకు తొలుత రైతు భరోసా

**- 1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల**



**తొలి అక్షరం/ఖమ్మం,జూన్ 17:** తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.

# గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. 'ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం'అని ఉత్తమ్ తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 6 హామీలలో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తేల్చి చెప్పారు. జిల్లాలో 47 వేల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం.. 46 వేల వ్యవసాయ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇక, సౌర శక్తి ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మహిళా సంఘాలకు ఇవ్వడానికి సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాఠశాలకు ఉచిత కరెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బంది ఉన్నప్పటికీ, 7 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో తీసుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్ వాళు ృ ఉచిత బస్ ప్రయాణం ఎందుకు ఇస్తున్నారు అని విమర్శిస్తున్నారు.. ఎందుకు ఇస్తున్నామో మహిళలను అడగండి అని సూచించారు. ఇక, గోదావరి నదీ జలాల కొరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను నిర్మించామని గొప్పలు చెప్పే వాళ్ళు ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇవ్వకుండా తరలించుకెళ్లారని మండిపడ్డారు. గోదావరి నది జలాలకు సంబంధించి ఎగువన ఉన్న మహారాష్ట్ర, దిగువన ఉన్న ఆంధ్ర వాళ్ళు తెలంగాణ రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే మీరు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ముందు మా రాష్ట్రానికి నీరు ఇచ్చిన తర్వాతే పక్కా రాష్ట్రాలకు నీటిని తరలించాలని అప్పుడే చెప్పామని శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. అలాగే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం ఇస్తామని చెప్పాం.. ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం.. కొంచం సమయం పట్టొచ్చు కానీ చేసి చూపిస్తాం.. ఇక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం.. అభివృద్ధి చేసి చూపిస్తామని వెల్లడించారు. కొత్త జిల్లాలో కొత్త మండలాలకు విద్యుత్ ఏఈ కార్యాలయాలు మంజూరు చేశారు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకి నా కృతజ్ఞతలు.. దీంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకే ఇవ్వాలని కలెక్టర్ లకు చెప్పాం.. ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా అవసరం ఉన్న కూడా కలెక్టర్ చూసి కేటాయిస్తుంది.. వచ్చే విడతలో తప్పకుండా ఇల్లు లేని పేదల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చెప్పారు.

# బిఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే దుర్బుద్ధితో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్ల ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. మ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.



# 42శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం

- అంతవరకు విశ్రమించేది లేదు
- రౌంట్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

**తొలి అక్షరం/మెదక్,జూన్ 17:** బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు సాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. మంగళవారం మెదక్ జిల్లాలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్దంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారు. విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత. బీసీ బిల్లు సాధనకు కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు ఇవ్వ కుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే బీసీ బిడ్డల కాళ్ల వద్దకు పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇదిలావుంటే కవిత పర్యట నకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డిలు దూరంగా ఉన్నారు.

# ఒకేరోజు 600 మంది ఫోన్ల ట్యాప్

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్‌డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

# ఒకేరోజు ఏడు ఎయిర్ ఇండియా విమానాల రద్దు

(మొదటి పేజీ తరువాయి)

బెంగళూర్-లండన్ విమానాలు కూడా రద్దయ్యాయి. మా ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి మేము చింతిస్తున్నాము మరియు వీలైనంత త్వరగా వారిని వారి గమ్యస్థానానికి చేర్చడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాము. మేము హోటల్ వసతిని అందిస్తున్నాము. ప్రయాణీకులు రద్దు చేసుకుంటే ఉచిత రీషెడ్యూలింగ్‌పై పూర్తి వాపసులను కూడా అందిస్తున్నాము' అని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. గత వారం అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో 242 మందిలో ఒకరు మినహా అందరూ ప్రాణాలు కోల్పోయారు. విమానం డాక్టర్స్ హాస్టల్‌పై కుప్పకూలడంతో నేలపై చుట్టుపక్కల ఉన్న 33 మంది వరకు మరణించారు.

# తానెప్పుడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా...

- తెలంగాణలో అధికారం దక్కాలన్నదే ఆకాంక్ష
- కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ ప్రకటన

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 17:** పార్టీలోని ప్రతి ఒక్కరూ బాగుపడాలి, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలనేది తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజాసింగ్ పునరుద్ఘాటించారు. తానెప్పుడూ వ్యక్తిగత లబ్ధి లేదా పదవుల కోసం పని చేయలేదని స్పష్టం చేశారు. తన కృషి ఎప్పుడూ పార్టీని బలోపేతం చేయడం, పార్టీ ఆదర్శాలను అంకితభావంతో పనిచేయడంపైనే తాను దృష్టి పెట్టానని అన్నారు. కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. పార్టీలో అందరికీ తగిన గౌరవాన్ని ఇస్తూ, ఈ విషయంపై తాను నేరుగా స్పందించాలనుకుంటున్నానని తెలిపారు. తన ఉద్దేశ్యం ఎప్పుడూ సరళంగా, నిష్కల్మషంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనను రాజాసింగ్ విడుదల చేశారు. అయితే, తెలంగాణలోని అన్ని 119 నియోజకవర్గాల్లో ఎలా విజయం సాధించడానికి బదులుగా, తనను మాత్రమే లక్ష్యంగా చేసుకొని, తనను విడదీసి, అడ్డంకులు సృష్టిస్తున్నారని.. అయినప్పటికీ తాను పార్టీకి అంకితమైన, నిస్వార్థ సేవ చేశానని రాజాసింగ్ చెప్పారు. పార్టీ కార్యకర్తను ఇబ్బంది పెడితే ఏం లాభమని రాజాసింగ్ ప్రశ్నించారు. తాను ఎప్పుడూ పార్టీకి అనుకూలంగా నిలబడ్డానని గుర్తుచేశారు. ఈ రోజు తాను తన కోసం కాకుండా, పార్టీ ఐక్యతకు, అదే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న లక్షలాది కార్యకర్తల మనోబలాన్ని కాపాడుకోవటం కోసం మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. కిషన్‌రెడ్డి తమకు కొంత సమయం కేటాయించాలని కోరారు. తాను, పార్టీ సహచరులు మీతో వ్యక్తిగతంగా కలిసి, తమ సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తామని చెప్పారు. కిషన్‌రెడ్డి ఎక్కడైనా, ఎప్పుడైనా సమావేశం నిర్ణయిస్తే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తాము పార్టీని విభజించడానికి కాదని, ఐక్యతను తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. పార్టీ నిజమైన లక్ష్యాన్ని మనం మరచిపోకూడదని చెప్పారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం అవసరమని అన్నారు. వ్యక్తిగత విభేదాలను విడిచిపెట్టి, ఐక్యంగా పని చేద్దామని రాజాసింగ్ కోరారు.



# తెలంగాణలో పెంచిన బస్‌పాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**● బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి రమేష్**



**తొలి అక్షరం/నరసింహుల పేట, జూన్ 17:** తెలంగాణలో విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మండల మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభయహస్తం మేనిఫెస్టో భోగస్ అని ప్రస్తుతం ఉన్న స్టూడెంట్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను మెట్రో డీలక్స్ పాసులను ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పెంచడం పేద విద్యార్థుల పట్ల శాపంగా మారిందని అన్నారు అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా చదువుకునే విద్యార్థులకు వెంటనే స్కూటీలు ఇవ్వాలని అలాగే విద్యా భరోసా కార్డు కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఇకనైనా ప్రభుత్వం స్పందించి పెంచిన బస్సు పాసుల రేట్లను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి యువజన విభాగం ఆధ్వర్యంలో బస్ డిపోల ఎదుట ధర్నాలు చేస్తామని విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలియజేయడం జరిగింది.

# నూతన పట్టాపాస్ బుక్కులకు రైతు భరోసా పథకం నమోదు చేసుకోగలరు

**● మండల వ్యవసాయ అధికారి వాహిని**



**తొలి అక్షరం/దంతాలపల్లి జూన్ 17:** మంగళవారం రోజు దంతాలపల్లి మండలంలోని కుమ్మరి కుంట్ల, పెద్ద ముప్పారం, దంతాలపల్లి క్లస్టర్లలో రైతు భరోసా పథకంలో రైతుల బ్యాంకు వివరాల నమోదు ప్రక్రియ చేయడం జరిగిందని ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వాహిని మాట్లాడుతూ నూతనంగా పట్టాపాస్ బుక్కులు వచ్చిన ప్రతి రైతు, రైతు భరోసా పథకంలో నమోదు చేసుకోవడానికి వారి యొక్క ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకము, బ్యాంక్ అకౌంట్ మరియు రైతు భరోసా అప్లికేషన్ ఫామ్ ను జత చేసి వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఈనెల 20వ తారీకు లోపున అందజేయాలని తెలియజేయడం జరిగింది.

# కేసముద్రం మండల టిడిపి పార్టీ నూతన కమిటీ ఎన్నిక

**● టిడిపి మండల పార్టీ అధ్యక్షునిగా ఏశబోయిన ఎల్లయ్య మియమాకం**



**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 17:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ లోని హరిహర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం మహబూబాబాద్ పార్లమెంట్ అడహక్ కమిటీ కన్వీనర్ గా కొండపల్లి రామచందర్ రావు అధ్యక్షత వహించగా రాష్ట్ర టిడిపి పార్టీ పరిశీలకులుగా యనాల అనంతరెడ్డి హాజరై కేసముద్రం టిడిపి మండల పార్టీ ఎన్నికలను నాయకుల, కార్యకర్తల మధ్య ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించారు. కేసముద్రం టిడిపి మండల పార్టీ అధ్యక్షునిగా ఏశబోయిన ఎల్లయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య,రాష్ట్ర మాజీ కార్యదర్శులు ఎం డి. ఇమామ్, వెంకటనారాయణ, మహబూబాబాద్ పార్లమెంటు మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్ చంద్,కొరివి మండల పార్టీ అధ్యక్షుడు వీరస్వామి, మహబూబాబాద్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మ వెంకటేశ్వర్లు హాజరైనారు. అదేవిధంగా మండల పార్టీ ఉపాధ్యక్షులుగా యాసారపు నరసయ్య,ప్రధాన కార్యదర్శిగా బోడకుంట్ల సత్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శులు గూడేలు ముత్తయ్య,గుగులోత్ లక్ష్మణ్,భూక్య లచ్చిరాం, కార్యదర్శులుగా ఆవుల సారయ్య,షేక్ దలాల్ షరీఫ్, కోశాధికారిక గుర్రాల స్వరూపాలను ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా ఎన్నికైన యశోబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ... మండల కేంద్రంలో టిడిపి పార్టీని మరింత బలోపేతం చేసి అభివృద్ధి దిశగా నడిపిస్తూ రానున్న స్థానిక ఎన్నికలలో టిడిపిని మంచి స్థానంలో నిలిపేలా కృషి చేస్తానని,నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా మండల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యక్ష కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# సంరక్షణ యూత్ చేయూత

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 17:** రామన్నపేట పట్టణ కేంద్రంలో సంరక్షణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన మోటే రాజమల్లు కుటుంబానికి సంరక్షణ యూత్ అధ్యక్షులు మోటేగణేష్ ఆధ్వర్యంలో 10000 వేలు రూపాయలు అందించినారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ మోటో రాజ మల్లు కుటుంబానికి అండదండగా ఉంటా మనీ నిరుపేద కుటుంబమైన రాజమల్లుకు ఇద్దరు ఆడపిల్లలు కలరు. ప్రభుత్వం స్పందించి రాజమల్లు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈతాపుల రాజు, మిరియాల మల్లేష్, మోటి రమేష్, మోటి మహేష్, బండ గణేష్, మోటే నరసింహ, మోటే బీరు మల్లు, కొండే మల్లేష్, మోటే యాదగిరి, మోటే నరేష్, కాట0 రమేష్, గొరిగే విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశాలకు ఎంపిక పోటీలు

**● ఆసక్తి గల వారు సంబంధిత ధ్రువీకరణపత్రాలతో హాజరుకాగలరు: ఎంఈవో శ్రీదేవి ● 18న స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశాలకు ఎంపిక పోటీలు**

**తొలి అక్షరం/దంతాలపల్లి జూన్ 17:** దంతాలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 18న మండలస్థాయిలో స్పోర్ట్స్ స్కూల్ లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో శ్రీదేవి తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరంలో హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్ లో 4వ తరగతిలో ప్రవేశాలకు బాల, బాలికలకు ఎంపిక పోటీలు ఉంటాయని తెలిపారు. ఆసక్తిగల బాలబాలికలు ఉదయం 10 గంటలకు దంతాలపల్లి హైస్కూల్ లో స్టడీ సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫొటో, ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణపత్రం, మూడోతరగతి ప్రోగ్రెస్ కార్డు, కుల ధ్రువీకరణపత్రాల హాజరుకావాలని సూచిం చారు. హకీంపేటలో-20 సీట్లు బాలికలకు, 20 సీట్లు బాలురకు, కరీంనగర్లో-20 సీట్లు బాలికలకు, 20 సీట్లు బాలురకు, ఆదిలాబాద్ -20 సీట్లు బాలికలకు, 20 సీట్లు బాలురకు ఉండగా, మొత్తం 120 సీట్ ల భర్తీకి ఎంపికలుంటాయని పేర్కొన్నారు. 01-09-2016 నుంచి 30-08-2017 మధ్య జన్మించి 8నుంచి 9 ఏళ్ల వయసు ఉండాలన్నారు. మండలస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లాస్థాయిలో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.

# డీఎస్సీ ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలి

**● ఐదు నెలలుగా అందని జీతాలు.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉద్యోగులు ● తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్**



**తొలి అక్షరం/కేసముద్రం జూన్ 17:** ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో నియామకమైన డీఎస్సీ 2008 కాంట్రాక్టు ఉపాధ్యాయులకు నియామకమైన నెల నుండి నేటి వరకు ప్రభుత్వం జీతాలు ఇవ్వలేదని, తక్షణమే ప్రభుత్వం వారికి జీతాలు చెల్లించేలాగా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్ చేశారు. కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో భోజన విరామ సమయంలో టి పి టి ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘ మండల శాఖ అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ..డీఎస్సీ 2008లో సెలెక్ట్ అయి,నియామకం పొందే సమయంలో డి.ఎడ్ వారికి 30% రిజర్వేషన్ ఇవ్వాలన్న నిర్ణయంతో ఈ నియామకం ఆగిపోయిందని, ఈ విషయమై ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రభుత్వం వీరికి ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. విధి లేని పరిస్థితుల్లో వీళ్ళు కోర్టు ను ఆశ్రయించి, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి 15 సంవత్సరాలుగా పోరాటం చేశారని వివరించారు. చివరకు వీరికి అనుకూలంగా కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో వీరిని రెగ్యులర్ ఉపాధ్యాయులుగా కాకుండా కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా నియమించి వారికీ తీరని అన్యాయం చేశారని ఆయన వాపోయారు. ఈ పదిహేను సంవత్సరాలు వారు ఎంతో మనోవేదనకు గురయ్యారని, శారీరకంగా ఆర్థికంగా వారు ఎంతో నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో వీరికి కాంట్రాక్టు ఉద్యోగాన్ని అంటగట్టిన ప్రభుత్వం నియామకమైన ఫిబ్రవరి నెల నుండి నేటి వరకు సుమారు ఐదు నెలలుగా జీతాలు కూడా ఇవ్వడం లేదని, ఎందుకీ వివక్ష అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వీరంతా ఐదు నెలలుగా తమ విధులు నిర్వర్తిస్తూనే ఉన్నారని, కానీ జీతాలు రాక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోయారని అన్నారు. ప్రభుత్వం వీరికి జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి వారికి జీతాలు ఇవ్వాలని సురేందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య, ఉపాధ్యాయులు అప్పాల నాగరాజులు పాల్గొన్నారు

# నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి పనుల పర్యవేక్షణలో మంత్రి పొన్నం

**● నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి**





**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 17:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేటలో ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తో నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లబ్ధిదారుల ఎంపిక రైతు భరోసా,వంటి పథకాల అమలుపై, నెక్కొండ బస్టాండ్ అభివృద్ధి పై నిధుల కేటాయింపుకై చర్చించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నర్సంపేట, నెక్కొండ మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించడం జరిగింది, అందులో భాగంగా నే టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి చేతుల మీదుగా శాలువాతో సత్కరించి, మంత్రి పొన్నం ప్రభాకర్ ను గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భక్కీ అశోక్, తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



# ఉస్మానియా యూనివర్సిటీలో దైద రవీందర్ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 17:** ఉస్మానియా యూనివర్సిటీ లో ఘనంగా దైద రవీందర్ జన్మదిన వేడుకలను రామన్నపేట మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు నరేందర్ మహారాజ్ నిర్వహించినారు. పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు నవీన్, సాయి,శ్రీకాంత్,పవన్, శ్రీకాంత్, సాయికిరణ్, శ్రీకాంత్, నాగరాజ్ తదితరలు పాల్గొనడం జరిగింది

# సీసీ రోడ్ల క్వాలిటీని పరిశీలించిన పంచాయతీరాజ్ ఎస్.ఈ సిరిగిరెడ్డి నరసింహారెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 17:** కొత్తగూడెం టు లక్ష్మాపురం శాసనసభ్యులు వేముల వీరేశం చొరవతో ఒక కోటి రూపాయలతో ప్రారంభించిన సీసీ రోడ్డు ను క్వాలిటీ పరిశీలించిన పంచాయతీరాజ్ ఎస్సీ సిరిగిరెడ్డి సంజీవ రెడ్డి ఏఈ గాలయ్య గ్రామ నాయకులు శంబాల వెంకన్న బత్తుల మల్లేష్ నవీన్ కుమార్ శాంబల రాజు సెక్రటరీ విఠల్ కాంట్రాక్టర్ శ్రవణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

# ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ ఇచ్చి మా కుటుంబాన్ని ఆదుకోండి

**- ఎంపీటీవోకు వినతి పత్రం**



**తొలి అక్షరం/నర్సింహులపేట జూన్ 17:** మండల కేంద్రానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ తూడిమాణిక్యం గత నెల10-5-2025 రోజున ఉపాధి హామీ కూలీలతో పని చేపిస్తూ వడదెబ్బ తగిలి తీవ్ర అస్వస్థకు గురికాగా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ఫీల్డ్ అసిస్టెంట్ మరణించిన విషయంపాఠకులకు విధితమే, ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు తిరిగి మా కుటుంబం లో ఒక్కరికి ఇప్పించి, విధి నిర్వహణలో తన భర్త మరణించినందుకుగాను ఎక్స్ గ్రేసియో ఇప్పించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని, తనకి ఇద్దరు కూతుర్లు మాది నిరుపేద కుటుంబమనిఫీల్డ్ అసిస్టెంట్ భార్య తూడి కళ్యాణి మంగళవారం ఎంపీడీవో కిన్నెర యాకయ్యకు వినతి పత్రం సమర్పించి వేడుకున్నది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు రాములు, వీరన్న,టి.ఏ లు, కంప్యూటర్ ఆపరేటర్స్, సిబ్బంది, మరియు తూడి వెంకన్న మొదలగు వారు పాల్గొన్నారు

# టంగుటూరులో భూభారతి రెవెన్యూ సదస్సు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో మంగళవారం రోజున భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సులో 47 దరఖాస్తులు రావడం జరిగినది తహశీల్దార్ అంజనేయులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# నల్లతీగ రామకృష్ణ పార్థివ దేహానికి నివాళులు

## - అర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మాజల గ్రామానికి చెందిన ఆప్తుడు, శ్రేయోభిలాషి నల్లతీగ రామకృష్ణ ఎల్ఐసీ భువనగిరి క్లబ్ మెంబెర్ మాతృమూర్తి నల్లతీగా లక్ష్మీనర్సమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్,మాజీ జడ్పీటీసీ మందడి రామకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బాలకృష్ణ , ప్రసాద్, నాగరాజు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ గురై సామ సుధాకర్ రెడ్డి మృతి

## - మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన శివాలయం కమిటీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 17:** యాదాద్రి ఆత్మకూరు(ఎం)మండలం పోసానికుంట గ్రామానికి చెందిన సామ సుధాకర్ రెడ్డి గత శివరాత్రి ఉత్సవాలకు రహీం ఖాన్ పేట శివాలయానికి, అడిగిన వెంటనే రంగులు వేయడానికి 25 వేల రూపాయలు విరాలంగా ఇచ్చిన టువంటి సుధాకర్ రెడ్డి మంగళవారం రోజు ఉదయం ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి మరణించడం చాలా బాధాకరం అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ శివుడిని వేడుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము అని రహీం ఖాన్ పేట గ్రామ శివాలయం కమిటీ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మాల కుటుంబాలకు అన్యాయం

## - మాల సంఘం అధ్యక్షులు వంగపల్లి అర్జున్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలం పల్లెర్ల గ్రామంలో మాల సంఘం అధ్యక్షులు వంగపల్లి అర్జున్ మాట్లాడుతూ మాల జాతికి కమ్యూనిటీ హాల్ లేదు. కనీసం ఇందిరమ్మ ఇండ్లకు కూడా అర్హత లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు . మాల సామాజిక వర్గం దాదాపుగా 50 మంది పైగానే దరఖాస్తులు పెట్టుకున్నామని అందులో ఒక్కరికి మాత్రమే వచ్చిందని అన్నారు . ప్రజా పాలన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మాల కుటుంబాలకు అన్యాయం జరిగిందని అన్నారు . మాల సామాజిక వర్గాన్ని మొత్తం దూరం పెట్టేసి అంటరానితనాన్ని గుర్తు చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి మాల సామాజిక వర్గానికి సుమారు 30 ఇండ్లన్న ఇవ్వాలని కోరారు . స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు , అఖిల పక్ష నాయకులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# నియోజకవర్గాల పునర్విభజనకు లైన్ క్లియర్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 17:** తెలంగాణ శాసనసభ స్థానాలు 119 నుంచి 134కు పెంపునకు మార్గం సుగమమైంది. దేశంలో జనగణన చేపట్టడానికి అనుమతిస్తూ సోమవారం కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. జనగణన వచ్చే ఏడాది పూర్తి కానుంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా దేశ వ్యాప్తంగా లోక్సభ స్థానాలు, శాసనసభ స్థానాల పునర్వి భజన ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టనుంది. రాజ్యాంగంలోని 170వ అధికర ణలోని సెక్షన్-15 ప్రకారం శాసనసభ స్థానాలను ఆంధ్ర ప్రదేశ్లో 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 134కు పెంచుతూ నియోజ కవర్గాల పునర్విభజన చేపట్టా లని విభజన చట్టం -2014లో సెక్షన్- 26(1)ద్వారాఎన్నికల సంఘానికి కేంద్రం నిర్దేశించింది.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

## ● అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశశ్విని రెడ్డి





**పెద్దవంగర జూన్ 17(తొలి అక్షరం):** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముందుగా గ్రామాలు అభివృద్ధి చెందాలని.. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సి ఆర్ ఆర్ నిధుల ద్వారా మండలానికి మంజూరు అయిన పలు అభివృద్ధి పనులను మంగళవారం ఆమె శంకుస్థాపన చేశారు. నూతన సీసీ రోడ్లు సైడ్ కాలువలు బీటీ రహదారి వంటి అభివృద్ధి పనులతో మండలం పురోగతి సాధిస్తుందన్నారు. పెద్ద వంగర గ్రామానికి రూ. 19 లక్షలు, పోచారం గ్రామానికి రూ. 5 లక్షలు, చిట్యాల గ్రామానికి రూ. 5 లక్షలు, కాన్వాయ్ గూడెం గ్రామానికి రూ. 5 లక్షలు, కోరిపల్లి గ్రామానికి రూ.17 లక్షలు, వడ్డే కొత్తపల్లి గ్రామానికి రూ. 13 లక్షలు, అవతాపురం గ్రామానికి రూ.10 లక్షలు, పోచంపల్లి గ్రామానికి రూ. 15 లక్షలు, గంట్లకుంట గ్రామానికి రూ.10 లక్షలతో పాటు పోచారం నుంచి వడ్డేకొత్తపల్లి గ్రామానికి రహదారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విన్నవించిన గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. స్థానిక ఎమ్మెల్యే యశస్విరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ప్రజల సమస్యను తన సమస్యగా భావించి ఆమె వెంటనే పోచారం నుంచి వడ్డే కొత్తపల్లి గ్రామానికి వెళ్లడానికి బిటి రహదారి నిర్మాణానికి రూ. 3.95 కోట్లతో భూమి పూజ చేశారు. దీంతో పోచారం వడ్డె కొత్తపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సీసీ రోడ్లు డ్రైనేజీలు బిటి రహదారి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను చొరవ చూపాలని తెలిపారు. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కోసం నిధులు సమకూర్చి అభివృద్ధి పనులకు నాంది పలుకుతున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముదుసాని సురేష్, సీనియర్ నేతలు జాటోత్ నెహ్రూ నాయక్, ముత్తినేని శ్రీనివాస్, రంగు మురళి, తోటకూరి శ్రీనివాస్, కుమ్మరి రామ్మూర్తి, సీతారాం నాయక్, సతీష్,వేణు, వెంకన్న, సంపత్, యాకరాజు ఉప్పలయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం

## ● మండల ఏఈ పాండు




**తొలి అక్షరం/నర్సింహులపేట జూన్ 17:** మండల కేంద్రంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం బొజ్జన్నపేట గ్రామంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మండల విద్యుత్ అధికారి ఏ ఈ పండు మాట్లాడుతూ రైతులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన అలాగే ట్రాన్స్ఫార్మర్లు వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరు మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని విద్యుత్ శాఖ వారు రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు సహకరించగలరని రైతులను కోరారు కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ కిషన్ లైన్మెన్ చలమయ్య మరియు సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన ప్రభుత్వంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

## ● తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొత్త రాములు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 17:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నేతృత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వాలనే దృఢ సంకల్పంతో ప్రజాపాలన ప్రభుత్వం ముందడుగు వేసిందని ప్రతి నిరు పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తుందని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొత్త రాములు పేర్కొన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని గంధమల్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు అధికారులతో కలిసి ముగ్గులు పోసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో బాగంగా 6 గ్యారెంటీల అమలుతో పాటు పేద ప్రజల కోసం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆలేరు నియోజక వర్గంలో ప్రతి నిరు పేద కుటుంబంకు ఇల్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టిందని కొనియాడారు నాయకులు, అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,లబ్ధిదారులు, పాల్గొన్నారు.



# వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య పుట్టినరోజు సందర్భంగా మొక్క నాటడం జరిగింది

## ● పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామం చెరువు కట్ట మీద పెద్దమ్మ తల్లి గుడి వద్ద గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జాతీయ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వారి జన్మదిన సందర్భంగా ఉసిరి, రావి, బాదం మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ మా గుండ్రపల్లి గ్రామంలో నీ ముదిరాజ్ కుల సంఘం పెద్దలు యువతి యువకులు దాతలు పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మించడం జరిగింది. ఈ దేవాలయంలో నాడు నాటిన మొక్కలు నేను సంరక్షించడం వల్ల మర్రి వేప చెట్లు అయినవి. ప్రస్తుతం నా పుట్టినరోజు సందర్భంగా రావి,ఉసిరి,బాదం, మొక్కలను కూడా నాటడం జరిగింది. భవిష్యత్ తరాలకు ఉపయోగపడడానికి మహా వృక్షాలు కావాలని మానవాళి ప్రాణకోటి జీవరాసులకు ఆక్సిజన్ ఆహారం అందించాలని, ఆ భగవంతున్ని వేడుకున్నాను. కోటి మొక్కలు నాటడం నా లక్ష్యం. ప్రజలు కానీ ప్రభుత్వం కానీ నా సేవలను గుర్తించి నన్ను దీవించి సలహా సహకారాలు అందించినట్లైతే తప్పనిసరిగా నా కోరిక నెరవేరుతుంది అని ప్రజలను ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

# ప్రభుత్వం ప్రత్యేక రుణాలు ఇవ్వాలి

## ● జూన్ 30న జిఎంపిఎస్ రామన్నపేట మండల సదస్సు
## ● జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 17:** గొల్ల కురుమ నిరుద్యోగ యువత గొర్రెల ఫామ్స్ పెట్టుకొని ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం రామన్నపేట మండల కేంద్రంలో జిఎంపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీములో నిబంధనలు సులభతరం చేసి గొల్ల,కురుమ యువతకు గొర్రెల ఫామ్స్ ఏర్పాటు చేయాలని,దరఖాస్తులు లబ్ధిదారుల నుండి నేరుగా స్వీకరించాలని డిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.బ్యాంకు స్యూరిటీ కాకుండా సొసైటీల జమానతుతో సభ్యులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ్మ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో గొల్ల కురుమలకు రెండు లక్షల రూపాయల నగదు బదిలీ చేస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓడ ఎక్కేదాకా ఓడ మల్లయ్య,ఒడ్డెక్కినంక బోడ మల్లయ్య అన్న రీతిగా వ్యవహరి స్తుందని విమర్శించారు.ఇప్పటికైనా గొల్ల కురుమ యువతకు గొర్రెల ఫార్మ్ ఏర్పాటు కోసం ప్రత్యేక రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కా రం కోసం జూన్ 30న రామన్నపేటలో నిర్వహిస్తున్న గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం మం డల సదస్సుకు సంఘం నాయకులు,సభ్యులు,గొల్ల కురుమలు,గొర్ల కాపర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి నగేష్,నాయకులు గొరిగె సోములు,కంకల శేఖర్,తీర్వాల మల్లేశం,గోగు లింగస్వామి,సాగర్ల శేఖర్ పాల్గొన్నారు.

# కొరటికల్ ఉన్నత పాఠశాలలో నూతన విద్యార్థుల చేరిక

## ● ఒకే రోజు పాఠశాలలో ప్రవేశం పొందిన 12 మంది విద్యార్థులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం కోరటికల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొరటికల్, పోతిరెడ్డిపల్లికి చెందిన 12 మంది విద్యార్థులు నూతనంగా పాఠశాలలో ప్రవేశం పొందినారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దడిపల్లి వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా దుస్తువులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, అందజేయడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుంది. గ్రామాల్లోని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్థులు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు గాడిపల్లి ఉదయ్ కుమార్, కోల సోమేష్, నరకుడుబిందెల శ్రీహరి, వెలిమినేటి పురుషోత్తం, కోల రవి, ఏళ్లబోయిన శ్రీశైలం, ఉపాధ్యాయులు చిన్నం స్వామి, రవి కుమార్,వర ప్రసాద్,శ్రీనివాసా చారి,అనురాధ,వెంకటేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గంధమల్లలో భూభారతి రైతుసదస్సు గ్రామ సభ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామ పరిధిలో రెవిన్యూ అధికారులతో భూభారతి రైతుసదస్సు గ్రామసభ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొత్త రాములు ,గంధమల్ల గ్రామ శాఖ అధ్యక్షులు జింకలు ఎల్లేష్ యాదవ్,కల్వకుంట్ల సత్యనారాయణ, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. గంధమల్ల గ్రామ రైతులు భూ సమస్యలు వున్నచో దరఖాస్తు చేసుకోని ఇట్టి సదస్సు ను అందరూ సద్వినియోగం పరుచుకోగలరు అని బొత్త రాములు అన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

**● బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 17:** రామన్నపేట పట్టణంలో వికాసిత్ భారత్ మండల సంకల్ప సభ బిజెపి మండల అధ్యక్షుడు బంద మధుకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి హాజరు కావడం జరిగింది జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మోడీ ఒక గొప్ప సంకల్పంతో భారతదేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తూ అవినీతి రహిత పాలనని కొనసాగిస్తూ భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిపిన ఘనత నరేంద్ర మోడీ దే అని చెప్పడం జరిగింది అలాగే రాష్ట్రంలో కొనసాగుతున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ప్రజలని మభ్య మభ్యపెడుతూ పబ్బం గడుపుతూ కాలయాపన చేస్తుంది తప్పితే ప్రజలకు చేసింది ఏమీ లేదు ఎలక్షన్లలో ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చక పోవడమే కాక ఎంతసేపు వారి కమిషన్ల కోసం ఆరాటం పడడమే వాళ్లకు అలవాటైపోయింది స్థానిక ఎలక్షన్లకు గడువు ముగిసిపోయికూడా జనాలలోకి వెళ్తే ఎక్కడ చీకొడతారో చీదరించుకుంటారు అని స్థానిక ఎలక్షన్లని జరపకుండా ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నది భారతీయ జనతా పార్టీ రాబోయే రోజులలో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజలలోకి వెళ్లి పోరాటం చేస్తూ ఈ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకి వివరిస్తామని తెలియజేయడం జరిగింది అలాగే వచ్చే స్థానిక ఎలక్షన్లలో బిజెపి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధిని జనాలలోకి తీసుకువెళ్తామని చెప్పడం జరిగింది అలాగే స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ధర్మారెడ్డి ఫిలాయి పెల్లి కాలువలని రిపేర్ చేసి వ్యవసాయం భూములకు నీరు అందిస్తామని గత ఎలక్షన్లలో హామీ ఇవ్వడం జరిగింది కానీ ఎలాంటి పనులకు నోచుకోకపోవడం కాలువలకు నీరు అందియ్యకపోవడం రైతులని మోసం చేస్తూ పబ్బం గడిపే పనులు తప్ప ఒక్కటి కూడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు అని రామన్నపేట ఏరియా ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా మారుస్తూ అత్యాధునిక వసతులు కల్పిస్తామని ప్రజలకు అందుబాటులో ఎల్లవేళలా డాక్టర్స్ ని ఉంచుతామని చెప్పడం జరిగింది గతంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రస్తుత ఎమ్మెల్యే వీరేశం ఇద్దరు కూడా నీవు ఒక ఐదేళ్లు నేనొక ఐదేళ్లు నకిరేకల్ ప్రజలని ఇలాగే మోసం చేస్తూ పాలన చేద్దాం తప్పితే ప్రజల కోసం మనకి అవసరం లేదు అనే రీతిలో వీళ్ల పాలన ఉన్నది తప్పితే వీళ్ల వల్ల వల్ల ఒరిగింది ఏమీ లేదు అని రాబోయే రోజులలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం తథ్యం వచ్చిన వెంటనే ఈ హామీలను నెరవేరుస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య జిల్లా కార్యదర్శి తాటిపాముల శ్రీకృష్ణ. స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య బిజెపి సీనియర్ నాయకులు మాదూరి ప్రభాకర్. సుభాష్ కట్ట యాదయ్య యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినేని పెల్లి సైదులు పందెం పద్మా రెడ్డి రాపోలు స్వామి మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# మాదిగలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి

**● 9% రిజర్వేషన్లు ఉపయోగించుకొని విద్యా ఉద్యోగ రంగాల్లో మాదిగలు రాణించాలి**

**● ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 17:** తరతరాలుగా వివక్షతకు గురైన మాదిగలు ఇప్పుడిప్పుడే రాజ్యాంగ ఫలాలను ఎస్సీ వర్గీకరణ ద్వారా పొందుతున్నారని, ఇకపై సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగడానికి ముందుకు నడవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు.యాదగిరిగుట్ట మండలం యాదాద్రి పట్టణంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పియస్ మండల ఇంచార్జీ బూడిద జానీ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో మాదిగలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. మాదిగల పక్షాన దండోరా ఉద్యమాన్ని ప్రారభించి ముప్పై ఏళ్లుగా రాజీలేని పోరాటాన్ని నడిపించి నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయించిన ఘనత ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకే దక్కుతుందని అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో 9% రిజర్వేషన్లు మాదిగలకు దక్కాయని అన్నారు.కావున మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు 9% రిజర్వేషన్లు అందిపుచ్చుకొని విద్యా, ఉద్యోగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ స్వప్నాన్ని సాకారం చేసుకోవడానికి సమాజంలోని అన్ని కులాల వారు తమ మద్దతును తెలిపి అండగా ఉన్నారని అన్నారు.కావున ఎమ్మార్పియస్ ఉద్యమానికి శ్రేయోభిలషులుగా ఉన్న వారి పట్ల కృతజ్ఞతగా ఉంటామని అన్నారు .అందులో భాగంగా జూలై 7 న ఎమ్మార్పియస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో సభలు పెట్టి అన్ని కులాల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కారం చేస్తామని అన్నారు.జూలై 7 న అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఎమ్మార్పియస్ జెండాలను ఆవిష్కరణ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ మండల ఇంచార్జీ ఎంఎస్పీ జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ, ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ, నియోజకవర్గ నాయకులు జెర్రిపోతుల కరుణాకర్ మాదిగ, మండల అధికార ప్రతినిధి వద్దిగాళ్ల రాజు మాదిగ, సుంచు బాబు మాదిగ,సుంచు సిద్దు మాదిగ, జంగ మచెందర్ మాదిగ, బూడిద సాయి తేజ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: మార్కెట్ చైర్మన్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 17:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ నుంచి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వలిగొండ రామన్నపేట మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భుఖ్య భీమా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు రైతుల శ్రేయస్ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా రైతులను రాజును చేయాలనే లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అందులో భాగంగానే రైతు భరోసా కార్యక్రమం ప్రారంభించి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందని సందర్భంగా తెలియజేశారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు లబ్ధిదారులకు అందజేసి ఇండ్లకు ముగ్గులు పోసే కార్యక్రమం కూడా పూర్తి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరన్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చి ప్రజల్లో సంతోషాన్ని చూడాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా రైతు భరోసా కార్యక్రమం ప్రారంభించి 9000 కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మామిడి నరేందర్ రెడ్డి, నాయకులు కాసుల వెంకన్న గౌడ్, ఉక్కుర్తి స్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.








# విద్యార్థుల భవిష్యత్తుకు నవోదయం ప్రగతి వెల్ఫేర్ సొసైటీ..

**● ప్రతిభకు ప్రోత్సాహం..**

**● ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ అవార్డు కార్యక్రమం ఏర్పాటు..**

**● ప్రతిభ కలిగిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు..**

**● నిరుపేద విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సంకల్పం..**

**● విద్యార్థుల అభ్యాసన సమర్థ్యాల సాధనలో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ముందడుగు..**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 17:** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతిభావంతులైన విద్యార్థులకు అధిక ప్రాధాన్యమిస్తూ రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రగతి వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ అవార్డులు కార్యక్రమం నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగింది..ఈ యొక్క కార్యక్రమంలో 450 మార్కులు లేదా అంతకంటే ఎక్కువ సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సుమారుగా 450 మంది విద్యార్థుల్లో అత్యధిక పాస్ మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థులకు ప్రశంస పత్రాలు మరియు పుస్తకాలు మరియు బ్యాగులు అందజేశారు.. అలాగే 100% ఉత్తీర్ణత సాధించిన 70 మంది ఉపాధ్యాయులను గుర్తించి వారికి మెమొంటోలు సర్టిఫికెట్లు పుస్తకాలు అందించారు.. ముఖ్య అతిథులు సి జి ఐ సి ఎస్ ఆర్ టీం సేవా భారతి డాక్టర్స్ టీం చంద్రశేఖర్ అడ్వకేట్ శంకర్ కాశిరెడ్డి గూడ తొలి గ్రామ సర్పంచ్ దీన శంకర్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బోధనలో విద్యార్థుల సామర్థ్యాలను పెంచడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు ప్రత్యేక చొ రవ చూపాలని సూచించారు.తదితర గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తొలమెట్టుగా ఉండాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ మురళి ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ జగదీష్,కార్తీక్, శ్రీకాంత్,నవ్య,ప్రగతి,తులసి,శ్వేతా, లావణ్య, శృతి, తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు మానుకోవాలి

**- కాంగ్రెస్ యువ నాయకుడు బూడిద నాగరాజు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణను చూసి ఓర్వలేక కొంత మంది రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే కొందరు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదని యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు బూడిద నాగరాజు అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అసత్య ప్రచారాలతో ఎమ్మెల్యేపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకోమని, అలాంటివారిపై చట్టపరంగా ముందుకెళ్తామని హెచ్చరించారు. వ్యక్తిగతమైన దూషణాలు, నిరాదరణమైన ఆరోపణలు మానుకోవాలన్నారు. ఎమ్మెల్యే అయిలయ్య నిత్యం ప్రజల్లో ఉండి పని చేస్తున్నారని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తారన్నారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న బీసీ ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం మానుకోవాలని, లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.మా నాయకునిపై నిందలు వేస్తే ఊరుకోమని తెలిపారు.

# ఆంధ్రజ్యోతి విలేకరి పాండును పరామర్శించిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఆంధ్రజ్యోతి విలేఖరి రాయగిరి పాండు చెల్లె స్వర్ణలత ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. మంగళవారం రోజున వారి ఇంటికి వెళ్లి పరమార్శించి మనో ధైర్యాన్ని కల్పించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా వారితో పాటు యాదగిరిగుట్ట టీజేయు మండల అధ్యక్షులు రాజు, సీనియర్ జర్నలిస్టు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


# యాస యాదిరెడ్డి దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామానికి చెందిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆత్మకూరు (ఎం)మండల కేంద్రానికి చెందిన యాస యాదిరెడ్డి ఇటీవల పరమపదించగా వారి దశ దిన కర్మలో పాల్గొని నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాలో ఫౌండేషన్ కుటుంబ సభ్యులు వాకిటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి వెంకటరెడ్డి, మామిడి అంజి రెడ్డి, గూడూరు మల్లారెడ్డి, కందడి శ్రీనివాస్ రెడ్డి, ఎడమ మోహన్ రెడ్డి, పూలపల్లి నర్సిరెడ్డి, సామ శ్రీకాంత్ రెడ్డి, అలివేలు, పద్మ, రేణుక, వరలక్ష్మి, ధనలక్ష్మి, పుష్పలత, సబిత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అందుకున్న రైతులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరిన్ జిల్లా బ్యూరో, జూన్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లోని రైతులకు రైతు భరోసాకు సంబంధించి మంగళవారం రోజు సాయంత్రం ఐదు గంటల వరకు రామన్నపేట మండలంలో ఉన్న నాలుగు క్లస్టర్ల వారిగా రైతులకు జమ చేయబడిన రైతు భరోసా నిధులకు సంబంధించి 11710 మంది రైతులకు 88085153 రూ.లు రైతుల యొక్క ఖాతాలలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగినది. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు రేపు సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము అని రామన్నపేట మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఏజాజ్ అలీ ఖాన్ తెలిపారు.




Cluster Wise Statistics For - Vanakalam, 2025
As On Date: 6/17/2025 4:59:47 PM

| SNo. | Cluster | Total(Far) | Total(Amt) | DBT Sucess Farmers | DBT Sucess Amount |
|---|---|---|---|---|---|
| 1 | MUNI PANPULA | 5127 | 71512452 | 3287 | 25579399 |
| 2 | RAMANNAPETA | 4711 | 68186035 | 3023 | 23266327 |
| 3 | THUMMALAGUDA | 4553 | 45769686 | 3313 | 21114824 |
| 4 | VELLANKI | 3747 | 60373348 | 2087 | 18124603 |
| | Total | 18138 | 245841521 | 11710 | 88085153 |

# చెరువు పూడిక మట్టి ఉపయోగాలు

**• సారవంతమైంది - చేనుకు సేవ - రైతుకు ఆదా..**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 17:** పూడిక మట్టి అనేది చెరువులు, నదులు మరియు ఇతర జలమయ ప్రాంతాలలో పేరుకుపోయిన మట్టి. ఇది అనేక విధాలుగా ఉపయోగించబడుతుందని ముఖ్యంగా వ్యవసాయం మరియు పర్యావరణం కోసం పూడిక మట్టి చాలా ఉపయోగమని జిల్లా ఉద్యాన మరియు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న వివరించారు. **పూడిక మట్టి ఉపయోగాలు:** పంట దిగుబడిని పెంచుతుంది: పూడిక మట్టిలో నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మొక్కల పెరుగుదలకు సహాయపడుతుంది మరియు దిగుబడిని పెంచుతుంది. **నేల సారవంతం చేస్తుంది:** పూడిక మట్టిలో ఉండే సేంద్రియ పదార్థం నేల యొక్క సారవంతతను పెంచుతుంది. ఈ మట్టి నీటిని నిల్వ చేయడానికి సహాయపడుతుంది, ఇది మొక్కలకు అవసరమైన తేమను అందిస్తుంది. **రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తుంది:** పూడిక మట్టిలో పోషకాలు ఉండటం వలన, రసాయనిక ఎరువుల వి ని యో గా న్ని తగ్గించవచ్చు. **పర్యావరణానికి సహాయ పడుతుంది:** పూడిక మట్టిని ఉపయో గించడం వలన, రసాయనిక ఎరువుల వల్ల కలిగే పర్యావరణ కాలుష్యం తగ్గుతుం ది. **నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతుంది:** పూడిక మట్టిని చెరువులలో నుండి తొలగించడం వలన, వచ్చే వర్షాకాలంలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. **పంటల చీడపీడల బారి నుండి కాపాడుతుంది:** సూక్ష్మ పోషకాలు (జింక్, ఐరన్, మాంగనీస్, కాపర్, బోరాన్) చీడపీడల బారి నుండి మొక్కలను కాపాడుతాయి. **మట్టి ఆకృతిని మెరుగుపరుస్తుంది:** పూడిక మట్టిలో ఉండే సేంద్రియ పదార్థం మట్టి ఆకృతిని మెరుగుపరుస్తుంది, దీని ద్వారా మొక్కల వేర్లు బాగా పెరుగుతాయి. **మొక్కల పెరుగుదలకు సహాయపడుతుంది:** పూడిక మట్టిలో ఉండే సూక్ష్మజీవులు మొక్కల పెరుగుదలకు సహాయపడతాయి. **చెరువు మట్టితో ప్రయోజనాలు:** ఈ మట్టితో చెరువు నిండుతుంది. వేసవిలో నీళ్లు తక్కువగా ఉండడం వల్ల ఈ మట్టిని పూడిక తీయడం వల్ల మళ్లీ వచ్చే ఏడాది చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. ఎక్కువ నీళ్లు నిలిచే అవకాశం ఉంటుంది. తద్వారా నీటి లభ్యత పెరుగుతుంది. **పూడిక మట్టితో పుట్టెడు లాభాలు ...** తదితర పోషకాలు పూడిక మట్టిలో ఉన్నాయని పరిశోధనలో తేలింది. పూడిక మట్టి వాడకం వలన 50శాతం రసాయనిక ఎరువుల వినియోగం తగ్గును. చేనుకు చేవ చెరువుమట్టి. చెరు వులలోని సారవం తమైన మట్టిలో ఎన్నో పోషకాలు ఉంటాయి. పూడిక మట్టి పెరుగుతున్న మొక్కలకు పోషకాలను అందిస్తుంది. ఎందు కంటే ఈ మట్టి ప్రాంతం మొక్కలు పెరగడానికి అవసరమైన కార్బన్ మరియు నైట్రోజన్ అణువులను అందించడం ద్వారా ప్రధాన జీవ పోషకాల సైక్లింగ్‌ను చేస్తుందని వివరించారు.



# క్షేత్రస్థాయిలో నిమగ్నమైన ప్రత్యేక అధికారులు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 17:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అమలుపై క్షేత్రస్థాయిలో నిమగ్నమైన ప్రత్యేక అధికారులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు జిల్లాలో 90% గ్రౌండింగ్, మార్కింగ్ పూర్తిచేసుకుని వేగంగా పనులు కొనసాగుతున్నాయి, మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో పనుల పురోగతినీ పరిశీలించి నిర్మాణ పనులు ముగ్గు పోయడం ప్రారంభించి, స్థానిక పంచాయతీ కార్యదర్శులు అసిస్టెంట్ ఇంజనీర్లు సంబంధిత విభాగాల సిబ్బందితో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పనులు చురుకుగా కొనసాగేందుకు చర్యలు తీసుకుంటున్నారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కావలసిన అన్ని వసతులు సౌకర్యాలను కల్పిస్తూ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించారు,అందులో భాగంగానే ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై నివేదికలు పురోగతి తెలుసుకొని ఆలస్యం అయిన చోట స్వయంగా ఆయన పర్యవేక్షిస్తున్నారు, ఈరోజు డోర్నకల్ మండలం ప్రత్యేక అధికారి నరసింహస్వామి లబ్ధిదారుని గృహ నిర్మాణం కోసం ముగ్గు పోసిన కార్యక్రమంలో పాల్గొన్నారు,ఇనుగుర్తి మండల ప్రత్యేక అధికారి ఎస్.కృష్ణవేణి మండల కేంద్రంలోని సుప్పరి పుష్ప, భర్త వెంకన్న ఇందిరమ్మ లబ్ధిదారుని గృహానికి భూమి పూజ చేసి ముగ్గు పోశారు,అనంతరం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు, పాఠశాలలు పునర్ ప్రారంభం ఐన నేపథ్యంలో వసతి గృహంలోని తరగతి గదులు, డైనింగ్ హాల్,టాయిలెట్స్, పరిసరాలను ఆమె పరిశీలించారు, ప్రభుత్వం అందించే డైట్ మెనూ ప్రకారం పక్కాగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆమె కోరారు,ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యక్రమాలు లక్ష్యాలను పూర్తి చేయాలని ఇప్పటికే సంబంధిత ప్రత్యేక అధికారులను కలెక్టర్ ఆదేశించారు, తెలంగాణ ప్రభుత్వం రైతు భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన రైతు రెవెన్యూ సదస్సుల ను జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుంది.ప్రస్తుతం భూ సమస్యలు ఉన్న రైతులు వారి నుండి దరఖాస్తులు స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వము నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చిన తర్వాత వాటి దరఖాస్తులను పరిష్కరించడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఎడ్యుకేషన్, హెల్త్, న్యూట్రిషన్, సానిటేషన్ తదితర అంశాలపై అన్ని విభాగాల సిబ్బంది జిల్లా యంత్రాంగం (మిషన్ మూడ్) యుద్ధ ప్రతిపదికన పనులు నిర్వహిస్తుంది.వరుస సమీక్షలు,సమావేశాలు, నివేదికలతో ప్రత్యేక అధికారులు హౌసింగ్ రెవెన్యూ అన్ని విభాగాల సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారు.



## విద్యార్థులకు యోగాభ్యాసం...

# వైద్య పరీక్షలు



**• తొర్రూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి. కిరణ్ కుమార్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూన్17:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తొర్రూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు యోగా,ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. తొర్రూరు లోని వెనుకబడిన తరగతుల బాలుర ఆవాస పాఠశాలలో విద్యార్థులతో యోగాభ్యాసం చేయించారు. అనంతరం వారికి సమగ్ర



వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్, యోగా శిక్షకులు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా తొర్రూరు దుబ్బ తండా వద్ద గల ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల ఆవాస పాఠశాల, కళాశాలలో విద్యార్థినులందరి చేత యోగాభ్యాసం చేయించారు. యోగాతో పాటు వారికి ఆరోగ్య సూచనలు, ప్రాథమిక చికిత్స, అత్యవసర పరిస్థితుల్లో చేయవలసిన ప్రథమ చికిత్స వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే బాలికలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశా రు.ఈ కార్యక్రమాలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ పి. కిరణ్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.







## సీసీ రోడ్లను నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం దత్తపగూడెం మరియు పాలడుగు గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణంలో క్వాలిటీ సరిగ్గా లేక రోడ్లు పగుళ్లు వచ్చాయని ఫిర్యాదు చేయడంతో మంగళవారం జిల్లా పంచాయతీరాజ్ డిఈ మంగులాల్, క్వాలిటీ కంట్రోల్ డీఈ మరియు క్యూసీ ఏఈ శ్రీకాంత్ రావు మరియు ఏఈ మల్లేశం, క్వాలిటీ కంట్రోల్ అధికారులు చెకింగ్ చేసి ల్యాబ్ కు శాంపిల్ తీసుకువెళ్లడం జరిగింది. దత్తప్ప గూడెంలో క్వాలిటీ చెకింగ్ చేయకుండా కొందరు పార్టీ కార్యకర్తలు అడ్డుకున్న క్వాలిటీ చెకింగ్ చేపిచ్చిన బిజెపి నాయకులు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ప్రారంభం

**తొలి అక్షరం/కాజీపేట:** కాజీపేట మండలం 58వ డివిజన్ లో అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేసిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిఆర్ఎస్వి జిల్లా జనరల్ సెక్రెటరీ హనుమకొండ స్నేహిత్ మాట్లాడుతూ అంగన్వాడి నిర్వహిస్తున్న స్టాఫ్ అందరికీ నాణ్యమైన భోజనాన్ని పిల్లలకు అందించేలా చూడాలని అన్నారు. అనంతరం పిల్లలకి అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మరియు స్టాఫ్ పాల్గొన్నారు.

## 23న కాజీపేట మీదుగా గంగా రామాయణ పుణ్యక్షేత్ర యాత్రలకు ప్రత్యేక రైలు

**తొలి అక్షరం/కాజీపేట:** ఈనెల 23న కాజీపేట మీదుగా గంగా రామాయణ పుణ్యక్షేత్ర యాత్రకు ప్రత్యేక రైలును నడిపించనున్నట్లు ఐఆర్ సిటిసి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి ఎస్ జిపి అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రైలు యాత్ర జూన్ 23న ప్రారంభమై (కాశి) వారణాసి, అయోధ్య, నైమిశారణ్య, ప్రయాగ్ రాజ్, శృంగవర్పూర్, ప్రాంతాల సందర్శనతో జులై 1న ముగుస్తుంది. సికింద్రాబాద్,భువనగిరి, జనగాం,కాజీపేట,వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ,ఏలూరు, రాజమండ్రి, సామర్ల కోట, తునీ, దువ్వాడ,పెందుర్తి, విజయనగరం, పలాస, బరంపూర్, భువనేశ్వర్ రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ సౌకర్యం కల్పించారు. ఈ రైలుకు సాధారణ టికెట్ ధర ఒక్కరికి రూ, 16200/- థర్డ్ ఏసి రూ,26500/- సెకండ్ ఏసి రూ, 35000/- ఉంటుందని తెలిపారు.ప్యాకేజీ 2- ఐదు జ్యోతిర్లింగ యాత్ర ప్రత్యేక రైలు... ఈ రైలు జూలై 5న ప్రారంభమై ఉజ్జయిని మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, త్రయంబకేశ్వర్, భీమ్ శంకర్,ఘృష్ణేశ్వర్, ఎల్లోరా, మోగ్, నాగపూర్ ప్రాంతాల మీదుగా సందర్శించి జూలై 13న ముగిస్తుంది. ఈ రైలు సికింద్రాబాద్ మీదుగా ప్రారంభమై కామారెడ్డి, నిజామాబాద్, ధర్మపూర్, నాందేడ్, ముద్దడ్, పూర్ణ రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ సౌకర్యం కల్పించారు. జనరల్ టికెట్ ధర ఒక్కరికి 14700/- థర్డ్ ఏసి రూ.22,900/- సెకండ్ ఏసి రూ. 2900/- ఉంటుందని తెలిపారు. టికెట్ బుకింగ్ తో పాటు ఇతర వివరాలకు 9701360701, 9281 495843, 9281495 845, 92810 30749 ఫోన్ నెంబర్లు సంప్రదించాలని చెప్పారు. మరిన్ని వివరాలకు www.irctctourism.com వెబ్ సైట్‌ని సంప్రదించాలని ఐఆర్ సిటీసీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి ఎస్ జి పి కిషోర్ తెలిపారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట


**తొలి అక్షరం/రాయికల్ జూన్ 17:** రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమము అంగన్వాడి టీచర్ సుజాత నిర్వహించారు అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దివ్య జ్యోతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, కారోబార్ జలంధర్, ఆశా వర్కర్ సుమలత, ఆయమ్మ లక్ష్మి, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ద్వేషించే వారికి కూడా కృతజ్ఞతలు : అనుపమ



ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న విమర్శలు, ట్రోల్స్ గురించి తాజాగా మనసు విప్పారు. తనను ద్వేషించిన వారికి సైతం కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. మలయాళంలో తాను నటిస్తున్న 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' (జేవీఎస్కే) చిత్ర ప్రచారంలో భాగంగా ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ థ్రిల్లర్ చిత్రంలో సురేశ్ గోపి కీలకపాత్ర పోషిస్తున్నారు. జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంతో మలయాళ ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటానని అనుపమ ధీమా వ్యక్తం చేశారు.తెలుగులో 'ప్రేమమ్', 'అ ఆ', 'శతమానం భవతి' వంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైనప్పటికీ, కెరీర్ తొలినాళ్లలో తనకు నటన రాదంటూ పలువురు తీవ్రంగా ట్రోల్ చేశారని అనుపమ గుర్తుచేసుకున్నారు. ఆ మాటలు మొదట్లో బాధపెట్టినా, అవే తనలో పట్టుదల పెంచాయని, నటిగా తనను తాను నిరూపించుకోవాలనే కసిని రగిలించాయని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా కొవిడ్ సమయంలో కెరీర్‌పరంగా, వ్యక్తిగతంగా అనేక సవాళ్లను ఎదుర్కొన్నట్లు తెలిపారు.అయితే, ఈ విమర్శలే తనను తాను మెరుగుపరుచుకోవడానికి, మంచి కథలను ఎంచుకోవడంలో మరింత జాగ్రత్త వహించడానికి దోహదపడ్డాయని అనుపమ వివరించారు. విమర్శల ఫలితంగా తన ఆలోచనా దృక్పథంలో మార్పు వచ్చిందని, ప్రేక్షకులను మెప్పించే బలమైన కథలను మాత్రమే ఎంచుకోవాలని నిశ్చయించుకున్నానని చెప్పారు. ఈ క్రమంలోనే దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ తనపై నమ్మకముంచి 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' (జేవీఎస్కే) వంటి అద్భుతమైన చిత్రంలో అవకాశం కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా, తనకు మద్దతుగా నిలిచినవారితో పాటు, తనను ద్వేషించిన వారికి కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, వారి విమర్శలే తనను మరింత దృఢంగా తీర్చిదిద్దాయని అనుపమ వ్యాఖ్యానించారు.





# కర్ణాటకలో థగ్ లైఫ్ విడుదల చేయాల్సిందే..: సుప్రీంకోర్టు

కమల్ హాసన్ నటించిన 'థగ్ లైఫ్' సినిమా కర్ణాటకలో విడుదలకు లైన్ క్లియర్ అయింది. సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఉన్నందున, వివాదాలతో సంబంధం లేకుండా కర్ణాటకలో విడుదల చేయాల్సిందేనని సుప్రీంకోర్టు ఈ రోజు స్పష్టం చేసింది. ఈ విషయంలో కర్ణాటక ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన అత్యున్నత న్యాయస్థానం, 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.కమల్ హాసన్ గతంలో కన్నడ భాషపై చేసిన కొన్ని వ్యాఖ్యలు ("కన్నడ తమిళం నుండే పుట్టింది") వివాదాస్పదం కావడంతో, 'థగ్ లైఫ్' సినిమాను కర్ణాటకలో విడుదల చేయనీయకుండా కన్నడ సంఘాలు అడ్డుకున్నాయి. కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా సినిమాను నిషేధించాలని హెచ్చరించింది. జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా ఇప్పటివరకు కర్ణాటకలో ప్రదర్శనకు నోచుకోలేదు.ఈ నేపథ్యంలో, సినిమా విడుదలకు భద్రత కల్పించడంలో విఫలమైనందుకు కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. "సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అనుమతి పొందిన సినిమాను విడుదల చేయాల్సిందే. చట్టబద్ధమైన పాలన ఇదే చెబుతోంది," అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. కమల్ హాసన్ క్షమాపణ చెప్పాలని కర్ణాటక హైకోర్టు సూచించడాన్ని కూడా సుప్రీంకోర్టు తప్పుపట్టింది. "జూన్ 3న హైకోర్టు కమల్ హాసన్‌ను క్షమాపణ చెప్పమని కోరడం సరికాదు," అని పేర్కొంది.తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, కన్నడ భాష పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని కమల్ హాసన్ చెబుతున్నప్పటికీ, క్షమాపణ చెప్పేందుకు నిరాకరించారు. ఈ కేసును కర్ణాటక హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు తనకు బదిలీ చేసుకుంది. "రాష్ట్రాన్ని అల్లరి మూకలు, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారి నియంత్రణలోకి వెళ్లనివ్వలేం" అని జస్టిస్ ఉజ్జల్ భూయాన్ గత విచారణలో వ్యాఖ్యానించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

# పూరి - విజయ్ సేతుపతి -సంయుక్త



యంగ్ హీరోయిన్ సంయుక్త మీనన్ వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. 'పాప్‌కార్న్' సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ కేరళ కుట్టి, తెలుగులో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'భీమ్లా నాయక్' చిత్రంతో అడుగుపెట్టింది. ఆ తర్వాత 'బింబిసార', 'సార్', 'విరూపాక్ష' వంటి విజయవంతమైన చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న సంయుక్త, ప్రస్తుతం తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో బిజీగా ఉంది. ఇప్పటికే తెలుగులో 'అఖండ-2', 'స్వయంభు' వంటి ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తున్న ఈ భామ, తాజాగా మరో క్రేజీ ఆఫర్‌ను అందుకుంది.ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కలయికలో రాబోతున్న ఓ భారీ చిత్రంలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా ఎంపికైంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ బృందం అధికారికంగా వెల్లడించింది. దర్శకుడు పూరీ జగన్నాథ్ స్వయంగా సంయుక్తకు స్వాగతం పలుకుతూ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ ఫోటోను పంచుకున్నారు. "ఆమె అడుగులో దయ, కళ్ళలో ఫైర్ ఉంది" అనే ఆసక్తికరమైన వ్యాఖ్యను ఆ పోస్ట్‌కు జోడించి, సినిమాపై అంచనాలను మరింత పెంచారు.పూరీ జగన్నాథ్, విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న మొదటి సినిమా కావడంతో ప్రేక్షకులు, సినీ వర్గాల్లో దీనిపై భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని పూరీ కనెక్ట్స్ పతాకంపై పూరీ జగన్నాథ్, ఒకప్పటి హీరోయిన్ చార్మీ కౌర్ కలిసి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో సీనియర్ నటి టబు, విలక్షణ నటి రాధికా ఆప్టే కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం. కాగా, ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ, దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# మళ్లీ వస్తున్న 'హనుమాన్ జంక్షన్'



2001లో విడుదలైన హనుమాన్ జంక్షన్ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించింది. యాక్షన్, అద్భుతమైన హాస్యం మేళవించిన ఈ సినిమాలో అర్జున్, జగపతి బాబు, వేణు ప్రధాన పాత్రల్లో నటించారు. ప్రముఖ దర్శకుడు మోహన్ రాజా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. ఆయన తరువాత తమిళ జయం, తనీ ఒరువన్, గాడ్‌ఫాదర్ వంటి సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించారు. లయ, స్నేహ, విజయలక్ష్మి కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో బ్రహ్మానందం, కోవై సరళ, అలీ, ఎల్.బి. శ్రీరామ్, ఎం.ఎస్. నారాయణ,వేణు మాధవ్ వంటి ప్రముఖులు హాస్య పాత్రలతో ప్రేక్షకులను అలరించారు. ఎడిటర్ మోహన్ స్థాపించిన ఎం.ఎల్. మూవీ ఆర్ట్ బ్యానర్‌పై ఎం.వి. లక్ష్మి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఎంగేజింగ్ స్క్రీన్‌ప్లే, ఆకట్టుకునే సంభాషణలు, కామెడీ, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు కల్ట్ స్టేటస్‌ను తీసుకువచ్చాయి. ఇప్పుడు ఈ ఎవర్ గ్రీన్ ఎంటర్‌టైనర్ మళ్లీ ప్రేక్షకులను థియేటర్లో అలరించబోతోంది. హనుమాన్ జంక్షన్ ను జూన్ 28న మళ్లీ థియేటర్లలో విడుదల చేయనున్నట్టు చిత్రబృందం ప్రకటించింది.

# పాత పరిచయాలతో మళ్లీ ప్రయత్నాలా?



పూజాహెగ్డే కోలీవుడ్ లో కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. 'రెట్రో' సినిమాతో అమ్మడు మళ్లీ రీలాంచ్ అయింది. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్నివ్వలేదు. సక్సెస్ తో కంబ్యాక్ అవ్వాలనుకున్న పూజకు అలా షాక్ తగిలింది. ప్రస్తుతం అక్కడే విజయ్ హీరోగా నటిస్తన్న %-%జననాయగన్%-% లో నటిస్తోంది.తాజాగా ఈ సినిమాలో అమ్మడి పోర్షన్ పూర్తయింది. ప్రస్తుతం %-%కాంచన 4%-% లో నటిస్తుంది. ఇది కూడా పూర్తయితే పూజా అక్కడ ఖాళీ అయిటన్లే. కొత్త సినిమాలేవి చేతిలో లేవు. సూపర్ స్టార్ రజనీ కాంత్ నటిస్తోన్న కూలీలో స్పెషల్ అప్పిరియన్స్ మాత్రమే ఇస్తుంది. ఈ నేపథ్యంలో పూజాహెగ్డే టాలీవుడ్ అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. పాత పరిచయాల్ని మళ్లీ టచ్ లో పెడు తోందిట. పాత మేనేజనర్లకు టచ్ లోకి వెళ్లి యోగక్షేమాలు అడిగి ఇండస్ట్రీ స్థితి గతల గురించి ఆరా తీస్తుందిట. %ూశ్రీంశీ =ముఁ% - పుష్పరాజ్ గా మహేష్.. నెట్టింట వైరల్ అవుతున్న వీడియో అలాగే కొంత మంది దర్శక, నిర్మాతలకు కూడా టచ్ లో వెళ్లినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. మరి ఈ పాత పరిచయాలు కొత్త అవకాశాలు తెచ్చి పెడతాయా? లేదా? అన్నది చూడాలి. పూజాహెగ్డే టాలీవుడ్ ను వదిలేసి మూడేళ్ల అవుతుందిఆచార్య తర్వాత మరో తెలుగు సినిమా చేయలేదు. అప్పటికీ కొంత మంది స్టార్స్ తో అవకాశాలు వచ్చినా? వాటిని కాదని బాలీవుడ్ కి వెళ్లింది. కెరీర్ అక్కడే ప్లాన్ చేసుకుని స్థిరపడాలని ప్లాన్ చేసుకుంది. కానీ అమ్మడి ప్లానింగ్ తల్లకిందులైంది. అక్కడ సరైన సక్సెస్ లు పకడపోవడంతో వెంటనే కోలీవుడ్ వైపు టర్న్ తీసుకుంది. లక్కీగా ఆ సయంలో అవ కాశాలు రావడంతో చేతిలో ఈ మాత్రం సినిమాలతోనైనా బిజీగా ఉంది. లేదంటే పూజాహెగ్డే రిటైర్మెంట్ ప్రచారం తెరపైకి వచ్చేది.

# యూనిక్ కాన్సెప్ట్‌తో సినిమా ప్రారంభం




%కలర్ ఫోటో, రైటర్ పద్మభూషణ్, అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ వంటి హిట్లతో హీరో సుహాస్ తనదైన ముద్ర వేశారు. ఆయన కొత్త చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ గోపి అచ్చర దర్శకత్వం వహిస్తున్నారు. త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 2గా బి నరేంద్ర రెడ్డి నిర్మించనున్న ఈ చిత్రం ఒక యూనిక్ కాన్సెప్ట్‌తో కూడిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్. రైటర్ పద్మభూషణ్ తో ప్రశంసలు అందుకున్న షణ్ముక ప్రశాంత్ ఈ చిత్రానికి కథను అందించారు. ఈ చిత్రం పూజా కార్యక్రమంతో గ్రాండ్ గా ప్రారంభమైంది. చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో దర్శకుడు నాగ్ అశ్విన్, హీరో సత్యదేవ్ స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు.ముహూర్తం షాట్ కు సత్యదేవ్ కెమెరా స్విచ్చా న్ చేయగా, నాగ్ అశ్విన్ క్లాప్ కొట్టారు. వంశీ నందిపాటి ఫస్ట్ షాట్‌కు దర్శకత్వం వహించారు. సుహాస్ ఈ చిత్రంలో హిలేరియస్ క్యారెక్టర్ పోషించనున్నారు. గతంలో ఆయనతో కలిసి నటించిన అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ ఫేం శివాని నగరం ఈ చిత్రంలో హీరోయి న్‌గా నటిస్తున్నారు. నరేష్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ కూడా ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ నెల నుంచి ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమవుతుంది.